
విశాఖపట్నంలో హార్బరు రోడ్డునించి భీమిలి వరకూ సముద్రపు ఒడ్డునే చక్కటి తారురోడ్డు మధ్యలో టూరిస్టులు ఆనందించేందుకు అందమైన స్థలాలు, తినడానికి, తాగడానికి చక్కటి హోటళ్ళు, వినోదార్థమై విహరించే వారికి ఎంచక్కని ఇసుకస్థలాలు, అన్నీ రమణీయంగా, ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయి.

రామకృష్ణమిషను ఉన్న వాతావరణం మరీ ప్రశాంతంగా ఏదో శాంత బోధన చేస్తున్నట్లుగా ఉంది.

పాండురంగ నిలయం, ఆలయం చుట్టూ ఇసుకతిన్నెలూ, ఎదురుగా ఉవ్వెత్తున లేచి పడుతున్న కెరటాల దృశ్యం, వేదఘోషలా,



# జెల్లీ మృత్యువు

–పట్టిసపు రాధా మహాలక్ష్మి

మంత్రపఠనంలా వున్న సముద్రపు హోరు ఇవన్నీ తనివితీరా చూడాలే కాని వ్రాయనలవి కాదు.

సముద్రపు ఒడ్డువే నడుచుకుంటూ పోతుంటే అక్కడక్కడా కొండలు గుట్టలు పడి కన్పిస్తాయి. పెద్ద పెద్ద కెరటాలు వాటిని ఢీ కొని వెనక్కి మళ్ళిపోతున్నాయి. ఆ గుట్టల మధ్యలోకి నత్తగుల్లలు, శంఖాలు, గవ్వలు లాంటివి కూడా కెరటాలలో కొట్టుకు వచ్చి వెనక్కు పోలేనివి చిక్కుకొని పోతున్నాయి.

జాలరి కుర్రవాళ్ళు కొందరు అలాంటి వాటిని వెతుక్కుని ఏరుకుంటున్నారు. శంఖాలలోపల 'జెల్లీ' లాంటి జీవి ఉంటుంది. అది చూడ్డానికి తాటి ముంజెలా ఉంటుంది. ఆ జీవిని చంపేసి వేళ్ళతో గుజ్జులాంటిదాన్ని పైకి లాగి తింటారు. కొందరు నిప్పులమీద పెనం మీద పెట్టేదాన్ని పైకి లాగి తింటారు. చాలా రుచిగా వుంటుందని వాళ్ళు రొట్ట లేసుకొని మరీ తింటారు.

క్రమంగా చీకటి పడసాగింది. కెరటాల ఉధృతం ఎక్కువైంది.

అటుగా ఇంటికి వెళ్ళిపోతున్న జాలరి అప్పన్నకి ఆ కొండల నడుమ ఒక పెద్ద శంఖంలాంటిది కన్పించింది. అప్పన్నకి సంతోషం వేసింది. "తాను చక్కగా ఆ పెద్ద శంఖాన్ని అమ్ముకోవచ్చు. అందులోని గుజ్జులాంటి పదార్థాన్ని తినవచ్చు" అని అనుకుని తన చేతిలోని చేపలబుట్టని వలని దూరంగా ఇసుకలో సముద్ర కెరటాలు చేరనంత దూరంగా పెట్టి వచ్చి మెల్లగా కొండగుట్టల మీదికి ఎక్కాడు.

పైకి ఎక్కిన తర్వాత ఆ శంఖాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. అతడిదివరకెన్నడూ అంత పెద్ద శంఖాన్ని చూడలేదు. వెంటనే అప్పన్న జేబులోంచి అగ్గి పెట్టెని తీసి అందులోంచి ఒక పుల్లను వెలిగించి ఆ శంఖానికున్న రంధ్రం దగ్గర పెట్టేడు. ఆ వేడికి లోపలి జీవి గుటుక్కుమంటే తను ఏదైనా పుల్లతో ఆ పదార్థాన్ని పైకి లాగి తినవచ్చునని.

అగ్గిపుల్ల ఆరిపోయింది. ఆ జీవి చచ్చినట్లు లేదు. అప్పన్న ఆ శంఖాన్ని తన చేపలబుట్ట ఉన్న చోటికి తీసికెళ్ళి అక్కడ ఒక ఎండుపుల్లకి నిప్పంటించి దాన్ని శంఖంలో వుంచాడు.

ఈ సారి ఆ జీవి జిగురు పదార్థంలా పైకి వచ్చి పుల్లకి చుట్టుకొని ఇంకా సాగుతూ....అప్పన్న చేతి మీదికి వచ్చి పడింది.

అంతే...అప్పన్నకి చేతిమీద ఒక పెద్ద విద్యుద్ఘాతం తగిలినట్లయింది. షాకు తిన్న చేతిని ఎంత విదిల్చినా...ఆ జిగురు లాంటి తెల్లటి పదార్థం ఎరుపురంగుగా మారి అతని ఒక్కొక్క వేలినే



చుట్టుకుంటూ మెల్లిగా ఆక్రమించుకుంటూ మింగ సాగింది.

అప్పన్న గోలు గోలున ఏడుస్తూ ఎంత బలంగా విదిలిస్తున్నా అది ఒదలడం లేదు. వెంటనే అక్కడ్నించి పరుగెత్తి ఏడుస్తూ మెయిన్‌రోడ్డు మీదికి వచ్చేడు.

అప్పటికే బాగా చీకటి పడడం వలన జన సంచారం పూర్తిగా తగ్గిపోయింది. కార్లల్లో వెళ్ళే వాళ్ళే వెళుతున్నారు. "ఆపండి రక్షించండి" అని అప్పన్న మొత్తుకుంటున్నా అతని ఆకారం అదీ చూసి భయపడ్డారో ఏమో వాళ్ళెవరూ కార్లు ఆపలేదు సరికదా ఇంకా స్పీడుగా పోసాగారు.

అప్పన్నకి అరచి అరచి నీరసం వచ్చేసింది. ఇప్పుడు మూలుగు తప్పితే గట్టిగా అరవలేకపోతున్నాడు. నించోడానికి కూడా కష్టంగా వుంది. అతికష్టం మీద తూలుతూ నిలబడి ఏ మహాత్ముడైనా కన్పిస్తాడో అని ఎదురుచూడసాగాడు.

దూరం నించి ఫియట్ కారులో కిరణ్, చరణ్ వస్తున్నారు. వారిద్దరూ మేనత్త మేనమామల బిడ్డలే అయినా బంధుత్వం కన్నా స్నేహమే ఎక్కువ. ఒకరిని విడిచి వేరొకరుండలేనంత ప్రాణ స్నేహితులు.

చరణ్‌కి ఎప్పుడో లైసెన్సు వుంది.

కిరణ్ ఆ వేళే కారు డ్రైవింగు లైసెన్సు తెచ్చుకున్నాడు. ఆ ఉత్సాహంలో అతడు చరణ్ కారులో లైటు హౌస్ నించి భీమిలీ దాకా బీచి ఒడ్డునే కారులో వెళ్ళడానికి నిశ్చయించారు. చరణ్ ఇల్లు 'సీతమ్మధార' దగ్గర వుంది.

చరణ్ ఆ మూలుగు వినపడిన దగ్గర సడన్‌గా బ్రేకు వేసి కారు ఆపాడు. ఇద్దరూ కారు దిగి టార్చిలైటుని మూలుగు వచ్చిన వైపు వేసి చూసారు.

అతను బాధతో విలవిల్లాడి పోతున్నాడు. కుడిచేతి ముందు భాగం అంతా ఏదో జిగురులాంటి పదార్థం రబ్బరు బెలూను చుట్టుకున్నట్లు చుట్టుకుని ఉంది. చేతివేళ్ళు ఎక్కడా కనిపించడం లేదు. అతనెంతో కష్టపడి ఆ బాధతోనే తనను డాక్టరు వద్దకు తీసుకు పొమ్మన్నాడు. జరిగినదంతా పూసగుచ్చినట్లు చెప్పి తనను ఎత్తిపట్టుకున్నప్పుడు జిగురు వున్న తన చేతిని తగలకుండా తీసికెళ్ళమన్నాడు. కిరణ్, చరణ్ లిద్దరూ అతనిని మెల్లిగా లేవనెత్తి కారులో కూర్చోపెట్టారు. అతని చేపలబుట్టనీ, వలనీ తీసి కారు డిక్కీలో ఉంచి దగ్గర్లో ఉన్న డాక్టర్ ఇంటికి తీసుకువెళ్ళారు.

కిరణ్, చరణ్ లిద్దరూ తలుపు దబదబా బాదారు. డాక్టరు వచ్చి తలుపుతీసాడు. వాళ్ళిద్దరూ జరిగిందంతా పూసగుచ్చినట్లు తాము చూసినదీ, అప్పన్న చెప్పినది కూడా కలిపి చెప్పేరు.

డాక్టరు అతనిని లోపలికి తీసుకువచ్చి టేబులు మీద పడుకోబెట్టి పరీక్ష చెయ్యసాగాడు.

ఆ జిగురులాంటి పదార్థం చెయ్యంతా చుట్టుకొని ఉంది. " ఇది ఒక రకమైన 'పేరసైట్' లాంటిది. అల్లుకుపోతే కష్టం. ఇది మనిషి శరీరాన్నే తిని వేస్తుంది. అలా తింటున్న కొద్దీ శక్తి ఎక్కువై వేగాన్ని పుంజుకుంటుంది. నేను సర్జనుకి ఫోను చేసి పిలుస్తాను. దీనికి ఆపరేషను చెయ్యడం ఎంతైనా అవసరం. ఇతని తరఫున తాలూకు వాళ్ళు ఎవరున్నారు? అడిగారు డాక్టరుగారు.

"ఎవరూ లేరు అక్కడ. ఇతని గురించిన వివరాలు మాకు తెలియవు". అయితే మీరు

వెంటనే వెళ్ళి పోలీసులకు రిపోర్టు ఇవ్వండి. ఎందుకైనా మంచిది. ఈ లోపున నేను ఆపరేషన్ కు తగిన ఏర్పాట్లు చేస్తాను'' అంటూ డాక్టరు ఆ వ్యక్తి మీద ఒక తెల్లటి దుప్పటిని పూర్తిగా కప్పి పరికరాలను సిద్ధం చెయ్యడానికని వెళ్ళేడు.

చరణ్, కిరణ్‌లు ఇద్దరూ డాక్టరు సలహా మీద ఆ దగ్గర్లో ఉన్న పోలీసు స్టేషనుకు వెళ్ళేరు.

ఇక్కడ డాక్టరు చూస్తుండగానే ఆ ఎర్రటి జిగురులాంటి అప్పన్న శరీరం అంతా మెల్లిగా ఆక్రమించుకుంటున్నట్లుగా దుప్పటి కింద కదలిక ల్ని బట్టి తెలుస్తోంది. డాక్టరు మళ్ళీ నర్సుకోసం అర్జంటుగా రమ్మనమని ఫోను చేసాడు. నర్సు రాక ఆలశ్యం కావచ్చునేమోనని తానే ఆపరేషనుకు కావల్సిన ఏర్పాట్లను చూడసాగాడు. ఆ జిగురు అప్పన్న శరీరాన్ని పూర్తిగా కబళించి వేసింది. ఇప్పుడది గుండ్రంగా ఫుట్‌బాల్ బంతికన్నా పెద్దదై బల్ల మీంచి అటూ ఇటూ ఊగుతూ కిందపడింది. నెమ్మదిగా అటు వైపు తిరిగి పని చేస్తున్న డాక్టరు వద్దకు వెళ్ళింది. అంతే డాక్టరును క్షణాల్లో కబళించనారంభించింది. అతికొద్ది సేపట్లోనే మరణ వేదననుభవించే కేకలు, మూలుగులు మాయమ య్యాయి.

నర్సు వచ్చి వీధి తలుపు తట్టింది. తలుపు తెరిచే ఉంది. గబగబా ''డాక్టర్, డాక్టర్'' అంటూ అన్ని గదులూ కలయచూచింది. ''అంత అర్జంటుగా రమ్మన్న డాక్టర్ మాట వినిపించదేమిటి'' అని అనుకుంటూ ఆ నర్సు ఆపరేషను థియేటరులోకి అడుగుపెట్టింది, అంతే, షాక్ తిన్నట్లుగా పెద్ద అరుపు అరచి కిందపడి పోయింది. ఆ తర్వాత అప్పన్ననీ డాక్టరునీ కబళించివేసినట్లుగా ఆ జిగురు లాంటి పదార్థం నర్సును కూడా కబళించివేసింది.

చరణ్, కిరణ్‌లు పోలీసు స్టేషనుకు వెళ్ళి ఇనస్పెక్టరు విజయ్‌కి జరిగిందంతా పూసగుచ్చినట్లు గా చెప్పి డాక్టరుగారి ఎడ్రసునిచ్చి వారి నక్కడికి వెళ్ళమన్నారు.

''ఇంక మేం వెళ్ళి పోవచ్చునా ఇన్‌స్పెక్టర్'' అడిగేరు చరణ్, కిరణ్‌లు. ''నో మీరూ మాతో రావాలి. డాక్టరుగారింట్లో మీరు చెప్పిందంతా చూపించాలి. అంతా నిజమేనని రూఢి అయ్యాకే మిమ్మల్ని పంపిస్తాం. అంత వరకూ మేం కేసు బుక్ చేసుకుంటున్నాం కనుక మీ పేర్లు మా వద్ద వుంటాయి. పదండి దారి చూపించండి.'' అంటూ ఇన్‌స్పెక్టర్ విజయ్ అసిస్టెంటు రఘునీ ఒక కానిస్టేబుల్‌ని కూడ తమతో తీసికెళ్ళారు.

అక్కడ డాక్టరు గారింటి తలుపులు తీసి వున్నాయి. కాని లోపల ఎక్కడా లైట్లు లేవు. ''డాక్టర్ డాక్టర్'' అంటూ లోపలి తలుపుల వద్దకు వెళ్ళారంతా. అవి లోపల నించి మూసి వున్నాయి. పైకి వచ్చి ఇంటి వెనుక వైపు నించి కిటికీలోంచి చూసేరు. ఏమీ కన్పించలేదు. అంతా చీకటిగా వుంది. బెడ్‌రూమ్‌లున్న వైపుకెళ్ళి కిటికీ తలుపుల్ని తోసారు. లోపల చీకటిగా వుంది. టార్చిలైటు సాయంతో లోపలికి చూసారు. గదంతా చిందరవం దరగా వుంది. టేబిలులైటు, సైనపీలింగులైటూ ప్లవర్ వేజులూ అన్నీ ముక్కలు ముక్కలై నేలంతా చిమ్మబడి ఉన్నాయి. బల్లలూ కుర్చీలు కూడ ఇటూ అటూ విసిరివేయబడి ఎవరో ప్రాణ సంరక్షణలో భీకరంగా పోట్లాడినట్లుగా తెలుస్తోంది.

అసిస్టెంటు రఘు అన్నాడు, ''ఈ యువకులిద్ద రి చేతులకి బేడీలు వెయ్యండి విజయ్, వీళ్ళే ఆ డాక్టరును చంపేసి ఏమీ ఎరగనట్లు మనకి చెప్పడాని కి వచ్చేరు. ఇలాంటి కేసులెన్ని చూడలేదు మనం. వీళ్ళని మనం ఉపేక్షిస్తే ఎన్నయినా ఎలిబీలు సృష్టించి తాము తప్పించుకు తిరుగుతారు.''

''లేదు ఇనస్పెక్టర్, మేము, మేము ఎవరినీ చంపలేదు. నిజం చెపుతున్నాము. మేము జాలరి, అప్పన్నని తెచ్చి ఈ డాక్టరుకే అప్పగించాము. ఆయనే అన్నారు. ఇది ఒక రకమైన 'పేరసైట్' అనీ క్రమేపీ మనిషిని కూడ తినెయ్యొచ్చునని, అతనికి వెంటనే ఆపరేషను చెయ్యకపోతే అలాంటి ప్రమాదానికి అవకాశం వుంటుందని తమ నర్సుకి కూడ మాముందే వెంటనే రమ్మనమని ఫోన్‌లో చెప్పారు.''

'' మరి ఆ నర్సు ఎక్కడ?''

''ఏమో మాకు తెలియదు. మేము మీ దగ్గరికి వచ్చాం కదా?''

''ఓ మైగాడ్. అయితే ఆ పేరసైట్ ఏదో డాక్టర్నీ, నర్సునీ కూడా పొట్టన పెట్టుకుని ఉండాలి'' అన్నాడు ఇనస్పెక్టరు విజయ్. ''అనిడ టేబులు లైటు, ప్లవర్ వేజులూ అవీ దాని మీద వేసి తనని రక్షించుకోడానికి ప్రబల ప్రయత్నం చేసి వుంటుంది.''

'' అలా మనుషుల్ని తినేసే, లేకపోతే నమిలి మింగేసే పేరసైట్‌లు ఎక్కడున్నాయండీ. మనం ఎప్పుడైనా విన్నామా? కన్నామా? మిస్టర్ విజయ్ మీ యువకుల మీద ఏదో సానుభూతి, దయా వుండి వుండాలి,'' లేకపోతే......''

''తొందరపడకండి మిస్టర్ రఘూ'', అదుగో అటువైపు, ఆ బెడ్‌రూము కిటికీ గ్గర డాక్టరు గారి కుక్క అరుస్తోంది. చూద్దాం పదండి.''

అంతా అక్కడికి చేరారు. కుక్క ఇంకా అరుస్తూనే ఉంది. ఆ బెడ్‌రూము కిటికీ తెరిచే



బల్లి

''ఏవండోయ్! బల్లి పడిందిగా ని పంచాంగం చూడండి''

''ఎక్కడ పడిందే''

''సాంబార్లోనండి''

''ఆ''......?


—యం.వి.కిరణ్ కుమార్
(విజయవాడ)




## సూపర్‌హిట్

రాజేంద్రప్రసాద్, సౌందర్యలపై చిత్రీకరించాలనుకున్న పాట బాబూమోహన్, సౌందర్యలపై చిత్రీకరించారు మాయలోడులో. దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి సాహసించగా, సౌందర్య ఏ మాత్రం 'ఇగో' లేకుండా ఒప్పుకుంది. మాయలోడులో ఇప్పుడు బాబూమోహన్, సౌందర్యల పాటే సూపర్ హిట్టయి కూచుంది.

— విజయార్క





## సంగతి

"మీ మీద హత్యా ప్రయత్నాలు చేస్తున్నది మీ ఆవిడే అని ఎలా చెప్పగలరు?"

"నేను ఇన్సూర్ చేసిన సంగతి ఆమెకు ఈ మధ్యే తెలిసింది"

— పద్మశ్రీ (నాగారం)

వుంద. "బహుశః ఆ పేరసైట్ ఇటువైపు ఈ కిటికీలోంచి వెళ్ళి పోయివుండాలి." అన్నాడు ఇనస్పెక్టరు విజయ్, అంతా వెదుకనారంభించారు.

కిరణ్, చరణ్ లు నేలకుపోయేది నెత్తిన పెట్టుకున్నామేమోనని ముందు బాధపడినా తర్వాత ఒక మంచి పని చేయడానికి పూనుకున్నామన్న భావన కలిగింది. ఎలాగైనా దానిని కనిపెట్టి మట్టు పెట్టేస్తేనే కాని ఇంకా ఎంతమంది ప్రాణాల్ని తీసేస్తుందో చెప్పలేము కదా!

ఎలాగో తెల్లవారింది. ఇనస్పెక్టరు విజయ్ ఇంకా పోలీసు సిబ్బందిని తెప్పించాడు. తను చూడకపోయినా ఆ పదార్థాన్ని కిరణ్, చరణ్ లు చెప్పిన ప్రకారం కళ్ళకు కట్టినట్లుగా, చూసినట్లుగా ఊహించుకుని పోలీసు వాళ్ళకి చెప్పాడు. ఇనస్పెక్టరు విజయ్ టివిసిలో బాటనీ చేసాడు. పోలీసు వాళ్ళంతా వెతకడం ప్రారంభించారు.

తెల్లవారింది. వైజాగ్ సూపర్ బజార్ పక్కనే కారు రిపేరు చేసే షెడ్డు వుంది. ఆ షెడ్డు యజమాని ఎవరిదో కారు అర్జంటుగా ఇవ్వాలని తనే స్వయంగా పొద్దున్నే వచ్చి కారు కింద దూరి కారు "బుష్" లను తీసి మళ్ళీ కొత్తవి వేస్తున్నాడు. అనుకోకుండా ఈ జెల్లీలాంటి పెద్ద బంతి అటు వేపుగా వచ్చి కారు షెడ్డు యజమానిని పొట్టబెట్టుకుంది.

కిరణ్, చరణ్ లు ఈ దృశ్యాన్ని స్వయంగా చూసారు. వెంటనే ఇనస్పెక్టరు విజయ్ కి ఫోను చేసారు. ఇనస్పెక్టరు విజయ్ చేతిలో పిస్తోలుతో ఇంకా ఎక్కువ మంది పోలీసులతో వచ్చేడు.

పెద్దబంతి ఆకారంలో దొర్లుకుంటూ పోతూన్న ఆ జిగురులాంటి పదార్థం మెల్లిగా సూపర్ బజార్ వైపు పోవడం కళ్ళారా చూసారు పోలీసులూ, ఇనస్పెక్టరు విజయ్.

వెంటనే ఇనస్పెక్టరు విజయ్ మైకులో సూపర్ బజార్ వైపు ఎవరూ రావద్దంటూ హెచ్చరిక చేసాడు. అటు వస్తే ప్రాణాపాయం అని కూడా పదే పదే అరచి చెప్పాడు. పోలీసులు కూడా హెచ్చరికలు చేస్తూనే వున్నారు.

ఇనస్పెక్టరు విజయ్ తన చేతిలో ఉన్న పిస్తోలుతో ఆ జిగురులాంటి పదార్థాన్ని పేల్చాడు.

కాని దానిని ఆ పిస్తోలు గుళ్ళు ఏమీ చెయ్యలేకపోయాయి. పిస్తోలులో తూటాలు అన్నీ అయిపోయాయి. అది అలా దొర్లుకుంటూ గోడమీదికి పైకెగబ్రాకి కిటికీలోంచి సూపర్ బజార్ లో ప్రవేశించింది. 'అటు వైపుగా ఎవరూ రావద్దని' పోలీసులు ప్రజల్ని పదే పదే హెచ్చరిస్తూనే ఉన్నారు. ప్రజలలో అలజడి బయలుదేరింది.

దేనివల్ల వాళ్ళకు ప్రాణాపాయమో తెలిసుకోలేకపోతున్నారు. అందరూ ఎవరికి తోచిన విధంగా వాళ్ళు కథలు చెప్పుకుంటున్నారు. కొందరు 'ఎవరో బాంబు పెట్టారని' మరికొందరు 'అక్కడ ఎవరో విదేశీ టెర్రరిస్టులున్నారనీ' ఇలా రకరకాలుగా చెప్పుకోవడం మొదలుపెట్టారు.

ఇప్పుడా పదార్థం సూపర్ బజారు వెనుక మార్గం గుండా కొంత దూరం వెళ్ళి అక్కడే వున్న సినిమాహాలులో ప్రొజెక్టరు రూములో ప్రవేశించి సినిమా ప్రొజెక్టు చేస్తున్న వానిని పొట్టబెట్టుకుని సినిమా షోకనయ్యే హోల్స్ గుండా హాలులోకి ప్రవేశించడం మొదలుపెట్టింది. సినిమా రావడానికి బదులు జిగురులాంటి భయంకరమైన ఎర్రని పదార్థం ఆ రంధ్రాల గుండా రావడం చూసిన ప్రజలు భయభ్రాంతులై పరుగెత్తనారంభించారు.

చరణ్, కిరణ్ లు సినిమా హాలులోకి ప్రవేశించి దానిని పోలీసులకు చూపిద్దామనుకున్న తరుణంలో ఆ పదార్థం వాళ్ళవైపే రావడం గమనించారు.

ప్రజలు తండోపతండాలుగా పిల్లా పాపలను ఎత్తుకుని పరుగెత్తుతూనే వున్నారు. ఆ అరుపులు, ఆ కోలాహలం, ఎవరో యుద్ధభూమిలో బాంబులు వేస్తున్నంతగా మిన్నుముట్టాయి.

పోలీసులు మైకులలో త్వరగా ప్రజల్ని వాళ్ళ వాళ్ళ ఇళ్ళకు చేరుకోమని ఆదేశాలు ఇస్తున్నారు. ముసలి వాళ్ళను పిల్లల్ని ముందు పోలీసు వేనులెక్కించి సురక్షిత స్థానాలకు చేరుస్తున్నారు. సైరను మోతలు కర్ణకఠోరంగా మోగుతున్నాయి.

సినిమా హాలులో ప్రవేశించిన కిరణ్, చరణ్ లకు బయటపడి పారిపోయే మార్గం దొరకలేదు. ఆ పదార్థం వాళ్ళవైపే రాసాగింది. వాళ్ళిద్దరూ భయభ్రాంతులై దిక్కుతోచక అటూ ఇటూ చూసి అక్కడే ఉన్న Co2 ఫైర్ ఎక్స్టింగ్విషర్ను తీసి దానిమీద బలంగా ప్రయోగించారు. ఆ వాయువు తాకగానే ఎర్రటి జిగురు గడ్డకట్టుకోడం మొదలుపెట్టింది. ఇనస్పెక్టరు విజయ్ ఫైర్ ఇంజను ఆఫీసులకు ఫోను చేసి ఇంకా అలాంటివి తెప్పించమన్నారు. నేవెల్ బేస్ డిపార్ట్మెంటుకీ, షిప్‌యార్డుకీ, హిందుస్థాన్ పెట్రోలియమ్ సంస్థకీ, ఇంకా కొన్ని సంస్థలకీ ఫోన్లు చేసి Co2 ఫైర్ ఎక్స్టింగ్విషర్లను తెప్పించాడు. భారత వైమానిక సంస్థకి ఫోను చేసి అర్జంటుగా స్పెషలు విమానాన్ని తెప్పించారు. ఆ విమానం గాలం వేసి గడ్డకట్టుకొని వున్న జిగురులాంటి పదార్థాన్ని క్రేను సహాయంతో పైకి ఎత్తి ఆకాశంలోకి దూసుకుపోయింది. భారతవైమానికదళం వారు దానిని న్యూజిలాండుకు దగ్గర 'అంటార్టికా'లో మంచులో విడిచిపెట్టారు.


ఫోటోగ్రాఫర్లు, జర్నలిస్టులు తీసిన ఫోటోలను టివిలలో ప్రదర్శించారు. వార్తా పత్రికలలో ప్రముఖంగా ప్రచురించారు.

కిరణ్, చరణ్ లని ప్రశ్నలడుగని వారుడు లేడు. భారతదేశం తరఫున వారిద్దరికీ 'ప్రజారక్షకులన్న' బిరుదు ప్రదానం జరిగింది.

ఇనస్పెక్టరు విజయ్ కి పోలీసుశాఖ వారు ప్రమోషను ఇచ్చేరు.

కానీ.....అక్కడ సముద్రం వొడ్డున మరో అప్పన్న శంఖాన్ని వేడి చేస్తున్నాడు. జెల్లీ మెల్లగా కదిలి....ముద్దలా జిగురులా తయారైంది. ఆశగా ఆత్రంగా ఆ గుజ్జును అందుకోబోతున్న పాపం అతనికి తెలీదు తనని మింగబోతోంది ఆ మృత్యువని!! జెల్లీ ఇప్పుడు సరిగా ఎర్రగా మారుతోంది......

*






## తిరిగొచ్చిన శ్రీదేవి

నెంబరు వన్ బిషప్‌వీలర్స్ ఎవెన్యూలో మళ్ళీ తెలుగు నిర్మాతలు, తెలుగు జర్నలిస్టులు, తెలుగు దర్శకులు రాకపోకలు సాగిస్తున్నారు. హిందీ ఫీల్డ్‌లో 'మాధురీ' దెబ్బకు తట్టుకోలేక నెంబరు 'టు'గా వుండలేక తెలుగు ఫీల్డ్‌కి తిరిగి వచ్చేసింది. హీరోయిన్‌గా సిల్వర్ జూబిలీ చేసుకున్న శ్రీదేవి యింకెంతకాలం టీనేజ్ గర్ల్స్ పోటీని తట్టుకొని నిలబడగలదో వేచి చూడాల్సిందే!

— సాయిరాం